# జమీన్ రైతు

Regd. No. H. RL. 19
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 40
3-10-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి


# రాజీవ్‌కు ప్రాణ గండం తప్పింది-

## జాతి నిట్టూర్పు విడిచింది!



"ఆదుర్దా పడకండి, క్షేమంగా వున్నాను!"

రాక్షసత్వం మూర్తీభవించిన కిరాతకుడి తుపాకి గురితప్పింది; ప్రధాని రాజీవ్ గాంధీ ప్రాణగండం గడచింది; యావత్తు జాతి గొప్ప నిట్టూర్పు విడిచింది.

తన సన్నిధిలో, తాను ప్రేమించి, బ్రతుకంతా ఆరాధించిన అహింసాధర్మం భగ్నమైపోవడం సహించలేక మహాత్మా గాంధీయే పైనుంచి ఆశీర్వచనం అందించాడో, లేక భరతమాతయే తన ముద్దుబిడ్డడి ఆయుష్షు కాపాడటానికి హంతకుడి ఏకాగ్రతను చలింపచేసిందో కాని, రాజీవ్ గాంధీ మాత్రం నిరపాయకరంగా, క్షేమంగా, బయటపడ్డారు.


ఆఖరకు మన దేశనాయకుల రక్షణ 'దైవానుగ్రహం' మీద ఆధారపడవలసిన దౌర్భాగ్యం సంప్రాప్తించింది; తమ ప్రాణాలను పణంగా పెట్టి జాతినాయకుణ్ణి కంటికి రెప్పలా కాపాడవలసిన పోలీసు, సైనిక బలం- ఒక అవ్యక్త దుర్మార్గుడి రాక్షసవివేకం ముందు నిర్వీర్యమైపోయిందంటే ఏమనుకోవాలి! కోట్లాదిరూపాయల ప్రజాధనం తృణప్రాయంగా ఎంచి, వెచ్చించి ఏమిప్రయోజనం?

> మన నేతలను
> మనం
> రక్షించుకోలేని
> దౌర్భాగ్యస్థితి
> దాపురించిందా?

పూజ్య బాపూజీ పుట్టినరోజునాడు, ఆయన సమాధి సన్నిధిలోనే ప్రధానిని హత్యగావించడానికి జరిగిన ప్రయత్నం- భద్రతాయంత్రాంగం వైఫల్యాన్ని కొట్టొచ్చినట్టు కనపరుస్తోంది. బాపూజీకి శ్రద్ధాంజలి ఘటించడానికి వచ్చిన రాజీవ్ గాంధీని అత్యంత సమీపంనుంచే కాల్చి చంపడానికి ప్రయత్నించాడొక కిరాతకుడు. మొదట ప్రధాని కాలిబాటలో నడిచివస్తుండగా, ఉదయం 7.30 కి ఒకసారి కాల్పులు జరిగాయట; అది గురితప్పింది; అయితే దాన్ని హత్యాప్రయత్నం కింద గుర్తించలేక పోయారు అధికారులు. అరగంట తర్వాత వారు మరొక రెండుసార్లు కాల్పులు జరిపేసరికి, కలవరపడి, పెద్దపెట్టున గాలింపు జరిపి, పొదల్లో పట్టుకున్నారు. బాపూజీ ఆశీర్వాదం భగవంతుని అనుగ్రహాలే రాజీవ్‌గాంధీని రక్షించాయి.

—తరువాయి 7వ పేజీలో


## సింహపురి సహారాలో నవయవ్వన ఒయాసిస్సు



# నిర్మల బార్ & రెస్టారెంట్

ఆర్. ఆర్. స్ట్రీట్ నెల్లూరు.

వెన్నెల్లో ప్రేయసి ఒడివెచ్చదనం
సెలయేటిగలగల సంగీతం
కలగలిపిన మధురానందం
మీకందిస్తాం, రండి, మాసేవలందుకోండి!

కిన్నెరసాని
స్పెషల్ రూం-
ప్రతి విషయంలోనూ
ప్రత్యేకతలమయమ్!

తేది 5-10-1986
ఆదివారం
ఉదయం 11 గంటలకు
శుభప్రారంభం

ప్రారంభకులు :
శ్రీ ఆనం రామనారాయణరెడ్డి MLA

-పి. అయ్యాల్ రెడ్డి
మేనేజింగ్ పార్టనర్

# జిల్లావార్తలు (మరికొన్ని)

**మాజీ సమితిరాజుకి సన్మానం**

ఇ దుకూరుపేట సమితి మాజీ అధ్యక్షులు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డికి, కొత్తకాలువ సెంటర్ టీచర్లు ఇటీవల సన్మానం జరిపారు. సమితి విద్యార్థికారి శ్రీ రాఘవరావు సభాధ్యక్షత వహించారు; అయ్యవారి పదండదూ భక్తవత్సలరెడ్డిని పొగడ్తల వర్షంలో తడిపివేశారు.

**గూడూరు విద్యుత్ సంఘం**

గూడూరు విద్యుత్ ఉద్యోగుల సంఘానికి జిల్లా నూతన కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షుడుగా శ్రీ పి. సత్యనారాయణమూర్తి, కార్యదర్శిగా శ్రీ పి. బాలస్వామి, కోశాధికారిగా శ్రీ పి. సి. సుబ్బయ్య, ఉప కార్యదర్శులుగా శ్రీ ఆర్. కృష్ణమూర్తి, డి. దేవప్రియం ఎన్నికైనారు.

**గోల్డ్ స్పాట్ సిబ్బంది కోర్కె**

వెంకటాచలం మండలంలోని గోల్డ్ స్పాట్ కంపెనీ, పినాకిని బ్రెవరేజస్ సంస్థ ఉద్యోగులు తమకు జీతాలు చాలనందున ఆందోళన చేస్తున్నారు. విజయవాడ ప్రాంత నాయకులుకూడా పర్యటించి పోయారట.

**ఆత్మకూరు తాలూకా అనావృష్టి**

ఉత్తరకార్తె సగం గడచిపోయినా ఆత్మకూరు తాలూకాలో చిటుక్కుమని చినుకు వానలేదు. ఫిల్టర్ పాయింట్ల క్రింద పోసిననార్లు ముదిరిపోయి, వేళకు నాటకుండా పోతున్నాయి. రైతులు దిక్కుతోచక దిగులుగా, దీనంగా ఆకాశంవైపు చూస్తున్నారు. మంచి నీటి బావులు పూర్తిగా ఎండిపోయాయి. వర్షాకాలం కంటె గతించినకాలమే మేలనిపిస్తుంది. ఆత్మకూరు తాలూకాను క్షామపీడిత ప్రాంతంగా ప్రకటించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**వెంకటగిరి విద్యార్థియూనియన్**

వెంకటగిరి ప్రభుత్వ కళాశాల విద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవం 22 తేదీ జరిగింది. ఎమ్మెల్యే శ్రీ సాయికృష్ణ యాచేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థియూనియన్ ఎన్నికల్లో ఛైర్మన్‌గా శ్రీ కె. వెంకటకృష్ణయ్య, వైస్‌ఛైర్మన్‌గా కె. రాధ, వి. సుమతి, సెక్రెటరీగా సి. హెచ్. బ్రహ్మానందరెడ్డి, జాయింట్ సెక్రెటరీగా ఎన్. గోపాలకృష్ణ ఎన్నికైనారు. వీరిచేత వెంకటగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. అప్పారావు ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రిన్సిపల్ శ్రీ బి. రాజేశ్వరరావు, శ్రీ పి. సత్యనారాయణ శెట్టి మాట్లాడారు.

**మనుబోలు దోపిడీ**

మనుబోలు సమీపంలో, బెల్లంకొండ వెంకయ్య అనేరైతు ఇంటిపై 25 తేది అర్థరాత్రి ఐదుగురు బందిపోట్లు దాడిచేసి, దొరికినవన్నీ అపహరించుకుని పోయారట. ఈ ఇల్లు, మనుబోలునుంచి పొదలకూరు పోయేరోడ్డులో, రైల్వే లెవల్ క్రాసింగుకు సమీపంగా ఒంటరిగావుందట. రాత్రి 1-30 గంటల ప్రాంతంలో ఐదుగురు దోపిడీదొంగలువచ్చి, బయట పడుకొని ఉన్న వెంకయ్యను అతని బంధువును స్వల్పంగా గాయపరచి, ఇంటి తలుపులు తెరిపించి, అతవారితోసహా అందరినీ పూజగదిలోకి నెట్టారట. తర్వాత బీరువా తాళాలుతీసుకొని కొన్ని వెండివస్తువులు, బంగారు కమ్మలు, తాళిబొట్టు, ఒక కెమెరా ఎత్తుకెళ్ళారట.

కొత్త డి ఎస్ పి శ్రీ కె. నరసింగరావు ఈ కేసు దర్యాప్తుచేస్తున్నారు.

**పశువైద్య శిబిరం**

వింజమూరు స్టేట్‌బ్యాంకు, నెల్లూరు పశుసంవర్థకశాఖ సహకారంతో 21 తేదీ వింజమూరులో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. బ్యాంకు బ్రాంచి మేనేజర్ శ్రీ కె. వి. సూర్యనారాయణులు, బ్యాంకు సిబ్బంది, పశుసంవర్థకశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. 77 పాడిపశువులు, 30 గొర్రెలను పరీక్షించి మందులు, సలహాలు యిచ్చారు. ★




## మంత్రి

(2 వ పేజీ తరువాయి)

శ్రీనివాసులురెడ్డి. ఇంత దీనంగా ఎమ్మెల్యేల వినోద క్రీడావస్తువు కావడం దురదృష్టకరం. జిల్లాలో ఇప్పటికి ఎం.రో మంత్రులయ్యారు. వారివారి కాలాల్లో ఎమ్మెల్యేల అసమ్మతి, ముఖ్యమంత్రుల సహాయనిరాకరణకూడా వుండేవి కాని, ఇంతటి దీనపరిస్థితు లనుభవించినవారు లేరు. ఈరోజు జిల్లాలో రెవెన్యూమంత్రిని తలకరించే ఎమ్మెల్యేయేలేరు; తనవారని చెప్పుకోవడానికి ఒక్క స్థాయికల్గిన దేశం నాయకుడులేరు. ఒంటరిగా, నిస్సహాయంగా, నిర్వేదంగా కాలంగడుపుతున్నారాయన!

జిల్లా అధికార యంత్రాంగంపైకూడా మంత్రికి పట్టుసడలిపోయింది అయ్యన్నపాత్రుడువంటి సబ్ జూనియర్ మంత్రులుకూడా తమజిల్లాలో మాటవినని కలెక్టర్లను, ఐ.ఎ.ఎస్. అధికార్లను బదలీలు చేయించడమో, బెదరించి చెప్పుచేతులలో పెట్టుకోవడమో చేస్తున్నారు కాని క్యాబినెట్‌లో రెండవస్థానంలో వున్న శ్రీనివాసులురెడ్డి ఎం ఆర్.ఒ.ల బదలీకూడా చేయించలేకపోతున్నాడు. ఆయన కు అన్నగారి దగ్గరున్న గౌరవం నెల్లూరులో ఏమాత్రం పనిచేయడంలేదు ఈ పరిస్థితి ఎందువల్ల ఏర్పడిందో, అత్యంత ప్రాభవం కల్గిన రెవిన్యూ మంత్రిత్వం ఇంత నీరసంగా ఎందుకు తయారైందో ఆయనొకసారి ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిది. ★

## పినాకినీతీరం

(2 వ పేజీ తరువాయి)

న్నారు. పూర్వంకూడా ఇటువంటి పదవులు ఎందరికో ఎన్నో వచ్చేవి; కాని కృతజ్ఞతలు, అభినందనల ప్రకటనలు ఇంత ఎక్కువగా వుండేవికాదు. ఈకొత్త పరిణామానికి కారణమేమి? పబ్లిసిటీలో తమ్ముళ్ళు 'అన్న'ను అదర్శంగా తీసుకోవడమా? లేక ఏనాడూ ఏపదవీ ఎరుగక కొత్తగావచ్చేసరికి అది బ్రహ్మాండంగా కనబడి కోతికి కొబ్బరికాయ దొరికినట్లు అమందానంద కందళిత హృదయారవిందులై గంతులువేయడమా?

కొత్తగా పదవివస్తే ఎవరికైనా సంతోషం కలగడం సహజమే. కాని దానికి పరిమితి వుంది. ఎందులోనైనా ఎవరైనా కాస్తయినా ఔచిత్యాన్ని పాటించగలిగితే బాగుంటుంది? లేకుంటే నగుబాట్లుగా వుంటుంది. కాదంటారా?

సందీప్
ఆటో జెరాక్స్
విజయదశమికి ప్రారంభం
కలర్ ఆటోజెరాక్స్
R. R. సూపర్ మార్కెట్
మాధవ్ థియేటర్ ఎదురుగా
నెల్లూరు-524 001

## జిల్లావార్తలు

(4వ పేజీ తరువాత)

కొర్పొరేషన్తో 10 వేలమంది సంతకాలు చేసిన విజ్ఞాపనపత్రాన్ని కలెక్టర్ద్వారా ముఖ్యమంత్రికి పంపారు.

### కావలి సైన్సుఫేర్

కావలి ఎ. బి. యం. జూనియర్ కళాశాల ఆవరణలో 19 తేది నుండి 21 వరకు జిల్లా విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. కాకినాడ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ సి. ఎస్. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. జిల్లాలోని 82 స్కూళ్ల విద్యార్థులు పాల్గొన్నారు. కావలి పి. జి. సెంటరు లెక్చరర్లు డాక్టర్ రామకృష్ణారెడ్డి డాక్టర్ పద్మనాభశర్మ, డాక్టర్ కె. వి. రమణరావు, డాక్టర్ కె. విజయకుమారి [illegible]. 21 తేది ముగింపు సభ; కావలి ఆర్. డి. ఓ. అధ్యక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు డాక్టర్ వి. రమ బహుమతులు పంచి పెట్టారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. మస్తానరెడ్డి, ఉపవిద్యాశాఖాధికారి పి. వీరాంజనేయులు, కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. ఆరోగ్యరాం ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు.

### ఐ. ఎం. ఎ. ఎన్నిక

రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడుగా డాక్టర్ కె. శంకరశాస్త్రి ఎన్నికైనారు. అనంతపురిలో సెంట్రల్ డాక్టర్ గశస్త్రితో జరిగిన పోటీలో ఈయన గెల్పొందటం ఎన్నిక జరిగింది హైదరాబాదులో!

శంకరశాస్త్రిగారు కావలిలో తొలి ఎం. బి. బి. ఎస్ డాక్టరు. రోగులలో, పౌరులలో కూడా మంచిపేరుంది. విశ్వోదయ బాలికల స్కూలుకు ఆయన పదిహేనేళ్ళ నుంచి కరస్పాండెంటుకూడా! తమ డాక్టరుకు పదవి లభించినందుకు, కావలిలో చాలామంది సంతోషిస్తున్నారు.

## కావలి కబుర్లు

(5 వ పేజీ తరువాత)

ఏదో ఒక కారణంతో అర్థాంతరంగా చదువు మానేసిన 9-14 ఏళ్ళ ప్రాయం పిల్లలకు అక్షరం ముక్కలు నేర్పించడానికి ప్రభుత్వం కావలిలో కూడా 10 నాన్‌ఫార్మల్ స్కూళ్ళు ప్రారంభించింది. ఆరేడేళ్ళ క్రితమే అవి ప్రారంభమైనట్టు రికార్డులలో వుందట. కాని దేవతావస్త్రాల వలె అవి ప్రజల కళ్ళకు ఎక్కడా కనిపించడంలేదు. ఈ స్కూళ్ళలో పనిచేసే అయ్యవార్లకు నెలకు రు 125 ల గౌరవ వేతనం ఇస్తారు. ఈ పదిమంది అయ్యవార్లు జీతాలరోజుమాత్రం అధికార్లకు కనిపించి కల్లబొల్లి విద్యార్థుల లెక్కలు చూపి, వారికి కొల్లలుగా అక్షరాల ముక్కలు అంటిస్తున్నట్లు కబుర్లుచెప్పి, జీతాలు జేబులో వేసుకొని పోతున్నారట.

ఈమధ్య ఎవరో రాష్ట్రస్థాయి అధికారి ఇది గమనించి, అయ్యవార్లకు సంజాయిషీ శ్రీముఖాలుకూడా పంపారని తెలిసింది.

డి ఇ ఓ గారు ఈ బడి పంతుళ్ళ భరతంపట్టి స్కూళ్ళు రద్దుచేయడమో లేకుంటే నడిచే ఏర్పాట్లు చేయడమో అవసరం!

## జనవాణి

(2 వ పేజీ తరువాత)

పల్ అధికారులు లక్ష్మీపురానికి ట్రాక్టరు ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరుతున్నాను.

ఇటీవల వీవర్స్ కాలనీలో ఒక బోర్ వేశారు. 80 అడుగులలోనే నీళ్ళు పడ్డాయి. అయితే ఆ బోరును సరిగా దిగించనందువల్ల, నిష్ప్రయోజనమైంది. వెంటనే మున్సిపల్ అధికారులు ఈ విషయంలో శ్రద్ధ వహించి ఆ ప్రాంత ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలని మనవి.

నెల్లూరు --ఎస్ రామారావు
సెక్రటరీ,
సంజయ్‌గాంధి చేనేతసంఘం

## గూడూరు

(6వ పేజీ తరువాత)

వ్యాపారంలో లేకపోయినా క్రీడలలో అయినా, తమ ఊరికి గుర్తింపు తేవాలనుకున్నారేమో, గూడూరు పి. ఆర్. క్లబ్ సభ్యులు పెద్దఎత్తున దక్షిణ భారత క్యారమ్స్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. దాదాపు 128 మంది క్రీడాకారులు, దేశఖ్యాతి సాధించిన ప్రముఖులతోసహా పాల్గొన్నారు. జాతీయ ఛాంపియన్ శ్రీ గోవిందరాజు కూడా వచ్చారు. మూడురోజులపాటు క్లబ్ ఆవరణం ప్రేక్షకులతో కిటకిటలాడిపోయింది.

పోటీలలో కర్నాటకకు ఛాంపియన్‌షిప్ లభించింది. ఆ రాష్ట్రానికి చెందిన హెచ్. వి. రంగస్వామి, బి. పి. ఆనందం డబుల్స్‌లో విజేతలుగా ఎంపికైనారు; తమిళనాడుకు చెందిన వెంకటేశం, జి. విజయరాజ్, రన్నర్స్‌గా ఎంపికైనారు. సింగిల్స్‌లో ఎ. మరియా ఉదయన్, గోవిందరాజు విన్నర్, రన్నర్లుగా గెలుపొందారు. ఇవికాక, హైదరాబాదుకు చెందిన మురళి, విజయవాడకు చెందిన పి. కృష్ణలకు ప్రత్యేక బహుమతులు ప్రకటించారు చివరిరోజు డి. ఎస్ పి. శ్రీ ఎస్. పద్మారావు విజేతలకు బహుమతులు అందజేశారు.

సభలో అఖిలభారత క్యారమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ బంగారు బాబును సన్మానించారు. ఫెడరేషన్‌కు ప్యాట్రన్‌గా, నె. జి. క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పి. సుధీర్ రెడ్డిని ఎన్నుకున్నారు. పి. ఆర్. క్లబ్ మాజీఅధ్యక్షుడు శ్రీ పొన్నలూరు సనత్ కుమార్‌రెడ్డి ఛాయాచిత్రాన్ని లైన్స్ మాజీ గవర్నర్ శ్రీ సి. వి. కృష్ణయ్య ఆవిష్కరించారు.

మూడురోజులపాటు క్రీడాకారులకు ఆతిధ్యమివ్వడంలో, ఆటలు నిర్వహించడంలో పి. ఆర్. క్లబ్ ప్రశంసనీయంగా వ్యవహరించింది. ఇంత విస్తృతమైన పోటీలు నిర్వహించాలంటే మాటలు కాదు. ఆ కృషిలో సఫలీకృతమైన క్లబ్ పాలక వర్గానికి మా అభినందనలు

---

**IN THE COURT OF THE PRINCIPAL SUB JUDGE KURNOOL.**

**S. C, 61/86**

Punjab National Bank Kurnool by its Branch Manager — Plaintiff.

Vs.

1. K. Satyavathi, D/o Gangarao, (C/o) Gangarao Senior assistant, office of the Assistant Collector of Central Excise, Guntur.
2. K. Gangarao, S/o Ramaswamy, Senior Assistant Office of the Assistant Collector of Central Excise Guntur.

-Defendents.

The first defendent, K. Satyavathi is hereby required to appear in this court on 30-10-86 at 10-30 a. m. and file her written statement in answer to the plaintiff's claim for the recovery of Rs. 1051-40 failing which the matter will be heard and decided exparty.

(By order of the Court)
K. Satyanarayana Rao,
Advocate

---


**OPENING OUR SHOW ROOM ON OSPICIOUS VIJAYA DASAMI**


**at G V S R COMPLEX - Near Madras Bus Stand - NELLORE**

# 'PRIYAANKA' Model 1365

**Mfd. by M/s CIRCARS MICRO ELECTRONICS (Pvt.) LTD., NELLORE**

A SET-UP AT DISTRICT / VILLAGE LEVEL

A Colour T. V. with **Japanies Technology** - Interfaced with **Indian Technology**



PRIYAANKA Model No. NEC 1365 Colour TV 20



BALAJEE Monomax-14 Portable B. W.

Also B & W 20" Sets with and without Shutters with Competitive Price & Effective After Sales Service.
Ready Stocks available. For other Trade Enquires, Please Contact SALES MANAGER,

Registered Office

**B-1 1st Floor, Dayakar Reddy Bldgs., opposite to Dist. Court. Nellore-524 003**


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రొప్రయిటర్ నెల్లూరు శ్రీ[illegible], జమీన్‌రైతు ప్రెస్, 17/170, [illegible] పేట, నెల్లూరు-524001